Reg. No. M. 3152.

19-1-51 శుక్రవారం

[ESTD. 1930]

# జమీన్‌రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

సంస్థాపక ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటి 23 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 3 |
|---|---|---|

## వైజ్ఞానిక మహాసభలు...



గుంటూరులో ఆంధ్ర మహాసభల సందర్భంలో జరిగిన వైజ్ఞానిక సమావేశాలలో అధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావుగారు ఉపన్యసిస్తున్నారు.

# గుంటూరు ఆంధ్రమహాసభలు





మహాసభ అధ్యక్ష, ప్రారంభకులు శ్రీ హరిసర్వోత్తమరావు, హరికృష్ణ మెహతాబ్ గారలను బ్రహ్మాండమైన వూరేగింపుతో సభాస్థలికి తీసుకపోతున్నారు.

★ ★ ★





పతాక ప్రతిష్ఠగావించి వుపన్యసిస్తున్న వుయ్యూరు కుమారరాజా (కుడి):- ఎడమప్రక్క ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పున్నయ్యశాస్త్రిగారు స్వాగతోపన్యాస మిస్తున్నారు.

ముప్ఫైనాలుగు సంవత్సరాల ఆంధ్రోద్యమ చరిత్రలో మరొకసారి ఆంధ్రమహాసభను జరుపుకున్నాం. గుంటూరులో యీ వారం ప్రారంభంలో పర్వదినాలుగా పరిగణించబడే భోగి, సంక్రాంతిపండుగలలో జరిపిన యీ రెండురోజుల మహాసభలు ప్రతిసంవత్సరం జరిపే జాతరలవలెనే జరిగిపోయేయి. డాక్టరు పట్టాభిగారు అన్నట్టు యీ మహాసభలు జరిగినందుకు నవ్వాలో ఏడవాలోకూడా తెలియలేదు.

కాని వున్న కొద్దిసమయంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు పున్నయ్యశాస్త్రి చాల పెద్దఎత్తున మహాసభాప్రయత్నాలు జరిపినారు. ప్రత్యేకంగా హిందూకాలేజి ఆవరణలో పెద్ద వేదికను "భువనవిజయం" పేరుతో నిర్మించారు. మహాసభ జరిగే ప్రదేశానికి "దేశభక్తనగర్" అని నామకరణంచేసారు. స్వల్పకాలవ్యవధిలో రెండు గేట్లు కళాత్మకంగా నిర్మించి ఆంధ్రుల చరిత్రలో ప్రసిద్ధ శాలివాహన, కాకతీయ సామ్రాజ్యములను జ్ఞప్తికి తెచ్చేట్టు "సాంచీ ద్వారము" "వరంగల్ ద్వారము" పేర్లు పెట్టేరు.

సర్వసాధారణముగా ఆలస్యం అనుకోవడానికి వీలులేనంతమాత్రం కాలవిలంబనంతో అధ్యక్షుడు శ్రీ హరిసర్వోత్తమరావు, ప్రారంభకుడు శ్రీ మెహతాబ్ గార్లను చక్కగా అలంకరించిన పెళ్ళిరథంలో ఊరేగిస్తూ దేశభక్తనగర్‌కు తీసుకువచ్చారు. కోడు పెళ్ళికొడుకులవలె అసలు పట్టణమంతా వూరేగించాలనే ఆహ్వాన సంఘం వారి తలంపు. కాని మెహతాబ్ సిగ్గుపడ్డాడు, వల్లకాదని పట్టుబట్టేడు. చివరకు ట్రైనెలర్స్ బంగళానుండి దేశభక్తనగరువరకు ఊరేగింపుతోనే పూర్తయింది.

గత మహాసభాధ్యక్షుడు వుయ్యూరు కుమారరాజా ఆంధ్రమహాసభ పతాకాన్ని ఎగరవేశారు. మధ్యాహ్నం మహాసభ ప్రారంభం జరిగింది. భారతప్రభుత్వ పరిశ్రమలశాఖామంత్రి, మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ మెహతాబ్ మహాసభను ప్రారంభించేరు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ పున్నయ్యశాస్త్రిగారు అతిథులను, నాయకులను ఆహ్వానించారు. శ్రీ గాడిచర్ల హరి సర్వోత్తమరావుగారు అధ్యక్షతవహించి కార్యకలాపాలను నడిపారు. రెండోరోజు వుదయం "ఆంధ్రపత్రిక" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను వైజ్ఞానిక మహాసభ జరిగింది. అనుకున్న డాక్టరు పట్టాభిగారు ప్రారంభం చేయడానికి రాలేకపోయినందున, ఆయన వుపన్యాసాన్ని చదివారు. శ్రీ వున్నవ ప్రభృతులు వుపన్యసించారు. ఆనాటి మధ్యాహ్నం మహాసభ బహిరంగసభ జరిగింది. అధ్యక్షోపన్యాసం సూచనలు ఆధారంచేసుకొని ఆంధ్రరాష్ట్రసిద్ధికి పంచసూత్రి పథకాన్ని పొందుపరుస్తూ తీర్మానం ఆమోదించారు. చిల్లర తీర్మానాలతో మహాసభ సమాప్తిఅయింది. సభానంతరం ఆహ్వాన సంఘాధ్యక్షుని వందన సమర్పణ విధానం ఒక ప్రత్యేకతను కనపరిచింది. పట్టిమండి నాపవరకు వందనసమర్పణాలు జరిగాయని ఒక మిత్రుడు చమత్కారంగా చెప్పినా, నిజానికి మహాసభ జయప్రదంగా జరగడానికి కారణభూతులు. ప్రతినిధులతోసహా ఎవరూకూడా ఆయన లిస్టులో నుండి తప్పిపోలేదు. రెండురోజులు రాత్రులందు చిన్న రబ్బరుబొమ్మలవంటి పిల్లల నాట్యములతో వినోద కాలక్షేపములు జరిపించారు.

మహాసభకు పైపై మెరుగులే హెచ్చయినాయి. ప్రతినిధుల బసలకు ఏర్పాట్లయితే చేయబడినాయి కాని, అనుకున్నంతగా ఎవరూ రాలేదు. ఆంధ్రోద్యమంతో యిదివరకు సన్నిహిత సంబంధంగలవారుగా ప్రచారంలోగల కాంగ్రెసువారుగాని, కాంగ్రెసేతరులుగాని రాకుండా సభలు జరగడంచేత శోభలేకుండాపోయింది.

సందేశాలలోకూడా గొప్పఆకర్షణ కనబడుతుంది. ఆంధ్రమహాసభ నాయకుల ఉపన్యాసాలు సందేశాలు కలిపి చదువుతే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అనే లక్ష్యమునకు [illegible] నలనాడు అంటే అంతుకుందా, [illegible]లో

* తరువాయి 8 వ పేజీలో

ఐక్యత! శాంతి! అభ్యుదయం!

"నెల్లూర్ న్యూస్"

(జిల్లా సమగ్ర వార్తల వారపత్రిక)

జనవరి 26 తేది నుండి ప్రారంభం.

సైజు: క్రౌన్ ఫోలియో, విడికాపీ రు 0-2-0 లు, సం||రం చందా రు 6/- లు.

వెంటనే చందాదారులుగా చేరండి - ఏజెంట్లకు 25% కమీషన్ యివ్వబడును.

అడ్వాన్సుపంపనిదే కాపీలు పంపబడవు - ప్రకటనకర్తలకు యిది మంచిఅవకాశం.

ఇతర వివరములకు :-

సంపాదకుడు : నెల్లూర్ న్యూస్ — నెల్లూరు.



శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణిడిపో

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రివాతం, చచ్చు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధములనే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" – "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతచికిత్సాలయము (రిజిష్టర్డు) ఆయుర్వేద ఫ్రాంటు నెం - 222, కాకర్లవారివీధి – నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్సు,

11, దక్షిణమాడవీధి – మైలాపూరు – మదరాసు-

కుంభకోణము బ్రాంచి: 1, సారంగపాణికోవిల – సన్నిధివీధి.

తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్ళైవీధి – తెప్పకుళం. P.O.

— అన్ని మందులషాపులలోను దొరుకును —

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును – తలను – మెదడును చల్లబరచి – వెంట్రుకల పెంపకమును గట్టిపరచును – శిరోజములకు అందమును – కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.



ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రజాను రంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసులు ఆనందము నొందుడు.

సువాసన కొరకుటయందు అసమానఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్నిచుక్కలు మీ దేహముపై చల్లుకొనినచో చుట్టుపక్కలనెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.

శ్రేష్ఠమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY


# లోకాభిరామాయణం

— చుండి జగన్నాథం —

## నేపాళంలో 'తెలంగాణా'ను ఏర్పరచవలెనని అక్కడి మాస్కో మానసపుత్రుల కృషి - నెహ్రూ శాంతి ప్రయత్నం - వ్యవసాయాభివృద్ధిలో రష్యా, చైనా, అమెరికాల అనుభవాలు మనకు చాల అవసరం

నేపాల్ సమస్య ఒకవిధంగా పరిష్కారం కావడం మంచిదే. కాని అసలువిషయం మంత్రి లెవరు? అదేసంగతి తేలలేదు. త్రిభువనేసుడు పాలకుడు; ప్రజాప్రతినిధి పరిషత్తు నిర్మాణం కాగలదు; రాజకీయ ఖైదీలకు విముక్తి. ఇవి ప్రథమ సోపానములు. పిమ్మట ప్రధానమైన సమస్య, మంత్రులనియామకం, వారికిచ్చు అధికారములు.

రాణాల రాజ్యం పోయిందని సంతోషించి, కార్యక్రమాన్ని ఇంతట ఆపుచేస్తే, నేపాళులు దిక్కులపాలవుతారు. నేపాళంలో 'తెలంగాణా'ను ఏర్పరచవలెనని అక్కడి మాస్కో మానసపుత్రులు లోగడచేసిన కృషి విఫలంకాగా, 'న్యూస్‌టైమ్స్' పత్రిక నేపాళీప్రజల ఉద్యమాన్నే తిట్టిపోసింది.

తెలంగాణా అవల ఆంధ్రదేశం, చెన్నరాష్ట్రం వున్నవి. అవీ నెహ్రూప్రభుత్వంలోనే గనుక, అదకత్తెరలో పక్కలవలె సోదరులు చిక్కిపోయి నారు. కాని నేపాళీ అవల త్రివిష్టం (టిబెట్) వున్నది. టిబెట్టులో ఇప్పుడు ఎవరున్నదీ ప్రత్యేకంగా వివరించవలసినదిలేదు.

కష్మీర్ జాగ్రత, జాగ్రత అని హెచ్చరిక చేసుకుని, కాశ్మీర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని అనుకరించి, నేపాళీ సర్కార్ కృషిచేయవలెనని శుభచింతకుల అభిప్రాయం.

అందుకై రాణాల జాగీర్దారీ అంతా అంతం కావలెను. పేదరైతుకు పొలం దొరకవలెను. సహకార విధానం, కొంత సమష్టివిధానం అవలంబన కావలెను.

★

సుప్రీమో, జనరల్ ఐసన్‌హోవర్ యూరప్ ఖండంలో, సంరక్షణ (యుద్ధ ప్రయత్నమనకు ఇది పర్యాయపదం) కొరకై సంచారం చేస్తున్నాడు. చైనా సేనలు (వలంటీర్లు అనే మారుపేరుతో) దక్షిణ కొరియాలో దొరలబడి, అమెరికన్ సేనలను వెలుపలికి దారిని జూపుతున్నవి.

ఈ సమయంలో ఏ కాకిరైనా మన పండిట్‌జీ లండన్‌లో శాంతి, శాంతి అని జపించిపోతున్నాడు. ఆంగ్లదేశంలో ఆయనకు తోడుబోతులు కొందరున్నారు. నేషనల్ పీస్ కౌన్సిల్ అనే సంఘంద్వారా, చైనాలో పెద్ద యుద్ధాన్ని నివారించే యత్నంలో వారు నిమగ్నులైవున్నారు. వారి ప్రతినిధులు నెహ్రూజీని కలిసినారు. నెహ్రూద్వార ప్రపంచంలో శాంతి యత్నాన్ని ప్రోత్సహించవలెనని నేడు యూరప్‌లోనూ, అమెరికాలోనూ ఆ వేకుల అభిమతం.

అవేశం, ఉద్రేకంలేకుండా ఆలోచనచేసి, సహేతుకంగా సంఘటనలు విమర్శించుకొని, లోకం ప్రవర్తించవలెనని పండిట్‌జీ అభిప్రాయం,

బ్రిస్సెల్సుసభలో జరిగిన నిర్ణయాలను తెల్పి, కామన్వెల్తు ప్రధానామాత్యులను వాటికిఒప్పించి. ఐసెన్‌హోవరు యత్నానికి సాయపడేటట్లు చేయవలెనని ఆంగ్లప్రభుత్వపు సంకల్పంవున్నదేమో. కాని జవహర్‌లాల్‌జీ క్రొత్తగా పట్టుదలతో శాంతిమాటలు మాట్లాడేసరికి, లండన్‌సభ పర్యవసానం గురించి లోకంలో అనుమానాలు పుట్టినవి.

లండన్‌లో పండిట్‌జీ సాగించే విశ్వప్రయత్నపు పర్యవసానంకొరకు లోకమంతా ఎదురు చూస్తున్నది.

★

అయిదువారాలపాటు ప్రపంచ ప్రదక్షిణం చేసివచ్చిన అమెరికా రాజకీయవేత్త హెరాల్డ్ స్టాసెన్ అభిప్రాయంలో శాంతికి ఎక్కువ అవకాశములున్నవట.

ఇదివరకు నాజీల అత్యాచారములవల్ల, రష్యా ప్రజలు ఏకమైవుండి స్టాలినిజమును అంగీకరించినారటగాని, ఈపర్యాయం యుద్ధంవస్తే రెడ్ ఆర్మీయే ఎదురు తిరుగుతుందని తనకు గట్టిగా తెలియవచ్చిందని స్టాసెన్ మహాశయుడు సెలవిచ్చెను.

స్టాలిన్ బ్రతికివుండగా, స్టాసెన్ జోస్యం నిజంకాదేమో? ఆ నియంత అనంతరం రాగల విప్లవం అతనిని మించిన రుద్రాకారుని సర్వాధికారిగా చేయదని నమ్మగలమా?

పూర్వం నిరంకుశులను ప్రజల ఉద్యమాలు పడగొట్టినవి. నేటి నియంతలను కూలద్రోసి, ప్రజాస్వామికమును నెలకొల్పగల ప్రజాఉద్యమం దుస్సాధ్యమనిపిస్తున్నది.

ప్రజల బలంచేత, ప్రజల మానసమును వశపరచుకుని, పూర్తిగా దానిని ఏకపక్షమునకే మరలించి, మద్యమందు చల్లినతర్వాత మనిషి వైరాగి అధీనమైనట్లుగా ప్రజలను తమ కైవశంచేసుకుని, నియంతలు పరిపాలిస్తారు.

★

చైనా మనకు 50 వేలటన్నుల ధాన్యం సప్లయి చేసింది. భారతప్రభుత్వ ప్రతినిధివర్గం ఒకటి చైనాకువెళ్లి, అక్కడి వ్యవసాయిక విధానాన్ని పరిశీలించి రావడం మేలు. రష్యాలోని మంచి సంగతులను మనం గ్రహించటంలేదా? అట్లే, చైనాలోని మంచిని ఎందుకు గ్రహించరాదు? నన్నడుగుతే పండిట్‌జీ స్వయంగా చైనావెళ్లి వచ్చి, ఆహారం పోట్లాటలేకుండా తానే నిర్వహిస్తే బాగుంటుంది.

అమెరికా, రష్యా, చైనాలు గొప్ప వ్యవసాయక దేశములు. అమాతంగా అభివృద్ధిపొందిన దేశములు మొదటిరెండు. వెనుకబడి చాలకాలం వున్నప్పటికీ శీఘ్రంగానే విషమస్థితిని దాటిన దేశం చైనా. ఈ మూడుదేశముల అనుభవం మనకు అవసరమే.

అమెరికానుంచి మనకు అందవలసిన ఆహారం త్వరితంగా ఇక్కడికి రావడానికై ఇతర దేశముల వారల సహాయాన్ని మన ప్రభుత్వం కోరింది. కొంతవరకు ఈ సహాయం సఫలం కావచ్చు.

★

హాంకాంగునుంచి అమెరికన్‌కంపెనీలు మూటాముల్లెతో తరలినవి. ఆంగ్లేయులు కదలలేదు. చైనా మూలాన ఆంగ్ల-అమెరికన్ కూటమిలో మిత్రభేదం కలిగినట్లున్నది. కాని అది వారి కత్రం తంత్రం అనుకూలించేటంత పెద్దదికాదు.

—

# నెల్లూరు నలుచెరగుల్లు

విమర్శకుడు

## అధికారవర్గం

పూర్వ దేశకృతం శేరం
సస్పెండు రూపేణ బాధకేః.

తాత్పర్యం:— విశ్వేశ్వరయ్యగారు పూర్వము హైదరాబాద్‌లో కలెక్టరుగావున్న ఇతే జోగప్ప గారివద్ద శిరస్తాదుగావున్న శుభసమయములో జరిగిన ఆ పెద్దగందరగోళము, విచారణ ఫలితమే యీనాడు యీ సస్పెండుకు కారణమని యీ శ్లోకార్థము.

* * *

నెల్లూరు డిప్టీకలెక్టరు శ్రీ వెంకటచలంగారిని మన జిల్లాకలెక్టరు పెరసనల్ అసిస్టాంటుగా నియమించి వీరికి బదులు బళ్లారినుండి రహిమాన్ ఖాన్‌గారిని నెల్లూరు డిప్టీకలెక్టరుగా వేశారు 20 తేది చార్జిపుచ్చుకుంటారు.

వెంకటాచలంగారు సుస్వభావులు.

* * *

డి యస్. ఓ. మార్పువిషయం యింకా ముసుగులోనే వుంది.

వీరికిబదులు నేటి కలెక్టరు పెర్సనల్ అసిస్టాంటును నియమిస్తారనే విషయంగూడా గర్భంలోనేవున్నది.

* * *

వీరాఘవులునాయుడుగారిని గూర్చిన వదంతులుగూడా అంతే!

* * *

మన జిల్లాబోర్డు సెక్రెటరీగా చెన్నారెడ్డిని నియమించారు.

* * *

ఆంధ్రబ్యాంకి నెల్లూరుశాఖ ఏజంటు డి. వెంకటేశ్వరరావుగారిని ఒంగోలుకుమార్చి వీరికి బదులు బరహంపూరునుండి జి. బి. కృష్ణ రావుగారిని యిక్కడకు మార్చినారు.

వెంకటేశ్వరరావుగారు ప్రతిఅడుగు ధర్మంతోనే చేసేవారు.

* * *

## రాష్ట్రకాంగ్రెస్ ఎన్నికలు

బహు జోరుగా జరుగుతున్నవి. ఎ. సి. కారు మాంచిస్పీడ్‌లో పరుగెత్తుతున్నది ఆహారపాం. బత్తిన రామకృష్ణారెడ్డి కృషీగూడా మనోవేగంతో లగెత్తుతున్నది. వీరిగెలుపు, ఓటమిగూడ ఒకటి రెండువోట్ల తేడాలోనే వుంటుంది.

—లెక్కవివరాలు తర్వాత

## ప్రశ్న

"ఆనమయ్య జీబు ఆర్భాటు మెసరించె,
బత్తినయ్య డొక్కు పాతబొచ్చె
తిరిగి తిరిగి పోరు, స్థిమితమే లేదాయె,
ఏమిసేతు మనెదు రామమూర్తి"

—శివారెడ్డి

## సమాధానం

ఫ్రింటును పేర్పరచి పెడదారి లొక్కటి
బత్తినయ్యకేల పెత్తనంబు
కాలుబట్టియీడ్చి కడమ వార్నెన్నుకో
విశ్వదాభిరామ, వినరరామ.

## ప్రతికాళంపక్షం

డెమొక్రెటిక్ ఫ్రంటు నెల్లూరులో గూడా బత్తిన రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన స్థాపింపబడ్డది.

బత్తిన రెడ్డిగారు వచిందే రామరాజ్యానికి అప్పజెపటలాడం కోరకింద్ఛ మూడు లాడాలు ఒక గుజ్జంకోరకలసివుంది.

అంటే రామరాజ్యానికి చిహ్నంగా రాము బంటు హనుమంతుణ్ణి నెల్లూరు ఫ్రంటుకు కార్యదర్శిగా వేశారు. కావున రామరాజ్యానికి పునాది వేసినట్లేగదా!

* * *

## రేషనింగు

నెల్లూరు టవునులో క్రమబద్ధమైన రేషనింగు రేపు 23 తేదినుండి ప్రారంభ మవుతుందని ప్రభుత్వ ప్రకటన.

అంటే, నేట్లవద్ద చాకీదార్లు, కనపడ్డ బిచ్చగాళ్ళనుగూడా వేధించక దినడం, వెనక ఎట్లుంటు దోనని ముందుగా లభ్యమైనమట్టుకు ప్రతివాళ్ళు దొంగనిల్వలు చేసుకోడం- ఇత్యాది కార్యక్రమం 23 తేదినుండి ప్రారంభ మవుతుందన్న మాట.

నెల్లూరు రేషనింగు ఆఫీసరుగా శ్రీ అష్టకాల, రాజశేఖరంగారిని నియమించినట్లుకూడా తెలుస్తున్నది. వీరు వెనక ఇక్కడ రేషనింగు ఆఫీసరుగా ఉండి మంచివాడనిపించుకొన్న వ్యక్తి—

## ఒక స్టుడియో పోకిరితనం

ఆపోకిరి స్టుడియోవారు చేసిన నేరానికి తక్కిన పేరులకు ఉండకుండా, "నే నమ్మినట్లు ఎక్కడ దాఖలా, నన్నేమిచేస్తారు" అన్నాడట. నీతికి బద్ధపడనివాణ్ణి ఎవరేంచేసేదయ్యా!

"సిగ్గిడిస్తే రాజకూడు. శిరంగంలో తే తోడితల" అన్నారు. ఇతరులకు క్షమాపణ:— పోకిరితనంచేసిన స్టుడియోపేరు చెప్పనందున మా కంటకి దెబ్బరగులుతుందికదా అని స్టార్‌స్టుడియో, సాగర్ స్టుడియో, సుందర ఆర్ట్సు స్టుడియో, సిటీ ఫోటోస్టుడియో, భారత్ స్టుడియోల వాళ్ళు అడుగుతున్నారు. అవును, అది కేవలం పొరపాటే. ఆ పోకిరితనం చేసిన స్టుడియోవారిమీద చర్య పుచ్చుకోకెట్లయితే పేరుచెప్పి ఉండేవాళ్ళమే. పరోక్షంలో మందలించి వదలిపెట్టాంగా బట్టి పేరుచెప్పడం అవసరం. ఆ వ్యక్తి ఎవరో మాకూ, పబ్లిక్కుకూడా తెలుసు. కావున పైన చెప్పిన స్టుడియోల వాళ్లు ఎవరూ తప్పిదం చేయలేదని, వీరికి పరోక్షంలో బాధకలిగించి ఉంటే క్షమించవలసిందని కోరుతున్నాము.

## దౌర్జన్యం

మాచర్లవారిపాళెంలో వరికోతకు కూలీలను పిలవడానికి మాలవాడకుపోయిన బ్రాండ్లి కృష్ణారెడ్డి, ఉప్పల బుజ్జయ్యను 17 తేది సాయంత్రం హరిజనులు కొట్టినారనిన్నీ, ఉప్పల వరపింహాం యింట్లో రు 1,500 ల సొత్తులు పోయినపోయిన సందర్భంలో పోలీసులు ప్రత్యేకంగా పోకనంకల్ల అనుమానస్తులను చెప్పినందుకు రేసాయులు అతన్ని నానాదుర్భాషలు ఆడినారనిన్నీ ఒక వార్త.

ఏ కారణంవల్ల, ఏ సందర్భంలో యీ దౌర్జన్యం జరిగిందో కానీ మెుత్తంమీద దౌర్జన్యాలను ప్రోత్సహించడం ఏ పార్టీకి పనికైన పనికాదు. చివరకు ప్రోత్సాహకులకే ఏక్కొక్కప్పుడు కాస్తి జరుగుతుందని గమనించవలెను. దౌర్జన్యాలు తలెత్తకుండాచేయుడం అధికారులవిధి.

## రంగనాథ పఠనాలయం.

13 తేది జిల్లావిద్యాధికారి అధ్యక్షతన జరిగిన సంక్రాంతి మహాసభలో పరపక్షిరేగాక మనుర

—కొరకు 4 వ పేజీలో


# నెల్లూరు మద్రాసుటాకీసులో నేడే చూడండి

ఆంధ్రదేశమంతట విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న

సాధనావారి మహత్తర సాంఘిక చిత్రం

# సంసారం

దర్శకుడు: ప్రసాద్

నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, రేలంగి, లక్ష్మీరాజ్యం నటించారు.

నిర్మాతలు: కె. వి. కృష్ణ, సి. వి. రంగనాథదాస్

**4 వారం**

| | | | |
|---|---|---|---|
| తెనాలి — స్వరాజ్య | | కాకినాడ — క్రౌన్ | |
| బెజవాడ — జైహింద్ | | విజయనగరం — కృష్ణా | |
| ఏలూరు — గోపాలకృష్ణ | | తణుకు — వెంకటేశ్వర | |
| రాజమండ్రి — రామ | | భీమవరం — మారుతి | |
| అనంతపురం — రఘువర | | కడప — రానక్ | |
| కర్నూలు — సాయిబాబా | | | |

**3 వారం**

| | |
|---|---|
| తాడేపల్లిగూడెం — కృష్ణబాలాజి | బందరు — సరస్వతి |
| చిత్తూరు — సాయిబాబా | నర్సాపురం — శారద |
| ఒంగోలు — జయరాం | పాలకొల్లు — విజయలక్ష్మి |
| చీరాల — గోపాలకృష్ణ | |

బెంగుళూరు — సికింద్రాబాద్ — విశాఖపట్నం — మైసూరులలో గూడా

